

ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

ఎడిటర్: నాగేంద్ర | సంపుటి : 01 | సంచిక : 260 | హైదరాబాద్ 22-12 - 2024 | పేజీలు : 4 | వెల రూ.6/-


సూపర్ 6 హామీల్లో ఒకటైన ఉచిత బస్సు ప్రయాణాన్ని రానున్న సంక్రాంతి నుంచి అమలు చేసే అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. ఇందులో భాగంగానే మంత్రి వర్గ ఉప సంఘాన్ని ప్రభుత్వం నియమించింది...




-పాత డొక్కు బస్సులకు గుడ్ బాయ్

-ఏపీలో ఎలక్ట్రిక్ బస్సులకు హాయ్ హాయ్

- ఇక డీజిల్ బస్సులన్నింటికీ బాయ్ బాయ్

-కొత్త బస్సులు తెచ్చేందుకు సర్కారు యత్నాలు

-2029 వరకు అన్ని విద్యుత్ బస్సులే ఉండేలా ప్లాన్

-మొత్తం 12,717 బస్సుల్లో

-కొనుగోలు ప్రణాళికలు

తిరుపతికి అదనంగా 300 బస్సులు కేటాయించాలి

- కేంద్రానికి లేఖ రాసిన సీఎం చంద్రబాబు

అమరావతి: మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇవాళ (శనివారం) ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి మంత్రి వర్గ ఉపసంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.




## అసెంబ్లీలో ప్రభుత్వం ఆమోదించిన కీలక బిల్లులివే..

హైదరాబాద్, డిసెంబర్ 21:

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. ఏడు రోజుల పాటు సభ జరుగగా.. 37.44 గంటల పాటు నడిచింది. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులు పాస్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం నుంచే అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీ వేడీగా చర్చలు జరిగాయి. ఒకనొక సమయంలో శాసనసభలో యుద్ధవాతావరణమే నెలకొంది. 2లో



## మాట ఇస్తున్నా.. ఒళ్లొంచి పనిచేస్తా..

-ఓట్లు వేసినా వేయకపోయినా ..

మీ కష్టాలు, కన్నీళ్లను దూరం చేస్తాం

: గిరిపుత్రులతో పవన్ కల్యాణ్

గంజాయి సాగు వద్దు

ఇది ఆదాయ మార్గం కాదు

టూరిజంతో సంపద పెరుగుతుంది

రెండు ఇళ్లు కట్టండి..

పర్యాటకులకు అద్దెకు ఇవ్వండి

డోలీ లేని రాష్ట్రంగా మారుస్తాం

ప్రధాని పథకంతోనూ గిరిజనానికి ఆసర

ఏపీ సీఎం సహకారం అపారం

అనంతగిరిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

బల్లగరువు :గంజాయి ఆదాయ మార్గం కాదు..గంజాయి సాగుతో దుష్ఫలితాలు ఎక్కువ. అందుకే యువత గంజాయి సాగు చేయవద్దు. గిరిజనులకు ఉపాధి కరవు కాదు. టూరిజం అభివృద్ధితో సంపద సృష్టించవచ్చు. అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.



## కేజ్రీవాల్ పై

### ఈడి విచారణకు గవర్నర్ అనుమతి

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు భారీ షాక్ తిగింది. ఎక్సైజ్ పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు అనుమతి ఇచ్చారు.



## వీధి వ్యాపారులకు సర్కారు బాసట

స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లకు శ్రీకారం

స్థిరమైన, ఆకర్షణీయమైన స్థలాల్లో వ్యాపారం

నెల్లూరు మైపాడు రోడ్డులో పైలట్ ప్రాజెక్టు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

అమరావతి, డిసెంబరు 20:

కువైట్ సిటీ: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండ్రోజుల అధికార పర్యటన నిమిత్తం శనివారంనాడు కువైట్ చేరుకున్నారు. ఆ దేశ రాజు షేక్ మిషాల్ అల్‌అహ్మద్ అల్ జుబేర్ అల్ సబహ్ ఆహ్వానం మేరకు మోదీ కువైట్‌లో పర్యటిస్తున్నారు.



### కువైట్ చేరుకున్న మోదీ..

## రక్షణ, భద్రతపై చర్చలు

## ఓట్లు వేసినా వేయకపోయినా .. మీ కష్టాలు, కన్నీళ్లను దూరం చేస్తాం : గిరిపుత్రులతో పవన్ కల్యాణ్

గంజాయి సాగు వద్దు
ఇది ఆదాయ మార్గం కాదు
టూరిజంతో సంపద పెరుగుతుంది
రెండు ఇళ్లు కట్టండి..
పర్యాటకులకు అద్దెకు ఇవ్వండి
డోలీ లేని రాష్ట్రంగా మారుస్తాం
ప్రధాని పథకంతోనూ గిరిజనానికి ఆసర
ఏపీ సీఎం సహకారం అపారం
అనంతగిరిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

బల్లగరువు :

గంజాయి ఆదాయ మార్గం కాదు..గంజాయి సాగుతో దుష్ఫలితాలు ఎక్కువ. అందుకే యువత గంజాయి సాగు చేయవద్దు. గిరిజనులకు ఉపాధి కరవు కాదు. టూరిజం అభివృద్ధితో సంపద సృష్టించవచ్చు. అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పినకోట పంచాయతీ బల్లగరువు గ్రామంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతగిరి బల్లగరువు నుంచి రెడ్డిపాలెం వరకూ రూ.5.8 కోట్లతో 5.6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. అంతక ముందు డోలీ మోత మోసే రెండు కిలోమీటర్ల దూరంలోని బల్లగరువుకు కాలినడన చేరుకున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు.. ఓ మహాత్ముడు నడిచినేల. ఆయన పోరాడిన ఈ నేలలో డోలి రహిత గ్రామాలుగా మార్చటమే తమ ధ్యేయం అన్నారు. 2017లో తాను జరిపిన పోరాట యాత్రలో పాడేరు, అరకు, ఆంధ్రా ఒడిశా బోర్డరులో పర్యటించానని, ఇక్కడి గిరిజనుల బాధను అర్థం చేసుకున్నానని, అధికారంలో లేక పోయినా గిరిజన తండాలకు తనను తీసుకువెళ్లారని వివరించారు. ప్రస్తుతం తాను . ప్రభుత్వంలో భాగస్వామ్యుడినంటే.. గిరిజనుడూ ప్రభుత్వంలో భాగస్వామే అన్నారు. మైళ్ల కొద్దీ కొండల్లో కోనల్లో డోలీలో నలుగురు ఓ గర్భిణీని, చావుబతుకుల్లోని మనిషిని తీసుకువెళ్లటమంటే%౫% ఆ కష్టం నాకు తెలిసిందన్నారు.

అందుకే . సీఎం దగ్గరకు వెళ్లాను, ఢిల్లీలోనూ డోలీ గురించి చర్చించామని, ఏజెన్సీలో 95 శాతం గిరిజన గ్రామాలు ఉన్నాయని వివరించినట్టు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించారు. ప్రధాని చేపట్టిన గిరిజన మహాజాతి అభియాన్ పథకంతో గిరిజన గ్రామాలను అనుసంధానం చేసే అవకాశం దక్కిందన్నారు. వంద కంటే ఎక్కువ మంది జనం ఉంటే ఈ పథకం వర్తిస్తుందన్నారు. పంచాయతీరాజ్ శాఖ ముదుకు వచ్చిందని, ప్రస్తుతం రూ.105 కోట్లుతో రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశామన్నారు. కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. 164 అసెంబ్లీ సీట్లు, 21 ఎంపీలు ఇచ్చారు. ఏజెన్సీలో మ మాత్రం గెలవక పోయామన్నారు. కానీ తాము ఓట్ల కోసం పని చేయలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఇచ్చే రూ. 100 కోట్లు కేవలం 4500 మంది మాత్రమే లబ్ధి పొందుతారన్నారు. ఇదే వంద కోట్లు కాకినాడలో ఖర్చు చేయవచ్చు. సీఎం చంద్రబాబు తన నియోజకవర్గానికి మళ్లించవచ్చు, కానీ మీ కష్టాల్లో కన్నీళ్లల్లో మేం ఉన్నాం. ఒక హైవేలో పనులు చేపట్టవచ్చు. కానీ ఓటు వేసినా.. వేయక పోయినా మేం జనానికే ఆసరగా ఉంటాం అన్నారు. ప్రస్తుతం పనులు 98 కిలోమీటర్ల మేరకు 19 పనులు చేపడుతున్నామని, ఇక . కేంద్రం నుంచి రూ. 72 కోట్లు మంజూరవుతాయన్నారు. ఈ రోడ్లతో 72 గ్రామంలో 249 మంది డోలీ బాధ నుంచి విముక్తి పొందుతారని పవన్ వివరించారు.

యువత తలచుకుంటే మార్పు ఖాయం

యువత తలచుకుంటే.. మార్పు వస్తుంది. గత ఎన్నికల్లో యువత మార్పు కోరింది. అందుకే రోడ్లు వచ్చాయి. సర్పంచులకు విలువ పెరిగింది. గిరిజనుల ఆదాయం పెరగాలి, రోడ్లు, నీటి అవసరాలు తీరాలి, అంగన్ వాడీ కేంద్రాలకు మరమ్మతులు చేయాలి ఇదీ సీఎం చంద్రబాబును కోరిన వరం అని పవన్ కళ్యాణ్ అన్నారు. తండాలో 300 మంది ఉంటే గానీ రోడ్డు లేదు. కానీ ప్రధాని మహాసంకల్పం మారింది. ఈ ఏజెన్సీలో 4612 పంచాయతీలు ఉన్నాయి. 2869 కోట్లు కావాలి. అని ప్రధానిని అడిగాం, ఇవ్వనీ సమకూరితే లబ్ధి చేకూరే గిరిజనుల సంఖ్య తక్కువే. కానీ ఏటా 350 కోట్లు ఖర్చు చేద్దాం గిరిజనులను బాగుచేద్దాం అని ప్రధానికి విజ్ఞప్తి చేశాం అని పవన్ కళ్యాణ్ అన్నారు. 2017లో నీటి సమస్య, నీటి గెడ్డలు, నీటిలో పురుగులు గుర్తించాం. ఈ సమస్యల్నీ పరిష్కరించాలి, గ్రామాలను అనుసంధానం చేయాలి ఇదే తన లక్ష్యం అని డిప్యూటీ సీఎం వివరించారు. .జనవరి నుంచి ప్రధాని పథకంలో రోడ్లకు రూ. 250 కోట్లు మంజూరు చేస్తున్నారు.

పదేళ్లు కష్టపడ్డాను.. తిట్లు తిన్నాను

పదేళ్లు కష్టపడ్డాను. తిట్లు తిన్నాను. అవమానాలు భరించాను. పిల్లలను తిట్టారు. భార్యను బెదిరించారు. డోలీ ఊరికి రోడ్డు వేస్తే .. . తిట్లు తింటూ మీకోసం ఉన్నాం . మీ కోసం బాధ్యత తీసుకున్నాం. టూరిజం అభివృద్ధి చేయాలి. డోలీ రహిత జిల్లాగా మార్చుతాం. . గిరిజన గ్రామాల్లో 1250 కిలోమీటర్లకు దారి లేదు. రోడ్లు నిర్మిస్తాం. ఇక గంజాయి సామాజిక సమస్యగా మారింది. .గంజాయి మొక్కల్ని దేవతలకు ప్రసాదంగా పెట్టే గిరిజన సాంప్రదాయాన్ని కమర్షియల్ చేశారు. ఏపీని నెంబర్ వన్ గంజాయి కేపిటల్ గా మార్చారు. చిన్న పిల్లలకు గంజాయి చాక్లెట్లు అమ్ముతున్నరు. ఈ మధ్య ఓ. టీచర్ ను పిల్లలు కొట్టి చంపారు. కేవలం గంజాయి మత్తులోనే ఈ గొడవ జరిగిందని పోలీసులు చెబుతున్నారు. అందుకే గంజాయి సాగును అడ్డుకోవాలి. టూరిజంతో ఆదాయం పెరుగుతుంది, ఓ గ్రామంలో రెండు ఇళ్లు వసతికి ఇవ్వగలిగితే డబ్బులు వస్తాయి. కాఫీ సాగు, ఔషధ మొక్కల సాగుతో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి వెళ్తాం. అందుకే యువత గంజాయి సాగుకు మగ్గవద్దు అని పవన్ అన్నారు.

## అసెంబ్లీలో ప్రభుత్వం ఆమోదించిన కీలక బిల్లులివే..

హైదరాబాద్, డిసెంబర్ 21:

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. ఏడు రోజుల పాటు సభ జరుగగా.. 37.44 గంటల పాటు నడిచింది. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులు పాస్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం నుంచే అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీ వేడీగా చర్చలు జరిగాయి. ఒకనొక సమయంలో శాసనసభలో యుద్ధవాతావరణమే నెలకొంది. కేటీఆర్‌పై కేసు నమోదు చేసిన రోజున.. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రచ్చ రచ్చ చేశారు. ఇక అసెంబ్లీ సమావేశాల చివరి రోజున.. అల్లు అర్జున్ అరెస్ట్, పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన అంశాలపై హాట్ డిస్కషన్ నడిచింది.

ఎనిమిది బిల్లులకు ఆమోదం..

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో నాలుగు అంశాలపై లఘు చర్చ జరిగింది. అలాగే 8 బిల్లులకు అసెంబ్లీ ఆమోద ముద్ర వేసింది. భూ భారతి 2024, పంచాయితీ రాజ్ చట్ట సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లు, తెలంగాణ యూనివర్సిటీస్ చట్ట సవరణ బిల్లు, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యూకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ చట్ట సవరణ బిల్లు, గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ సవరణ బిల్లు, తెలంగాణ పేమెంట్స్ ఆఫ్ శాలరీస్ అండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్ క్వాలిఫికేషన్ సవరణ బిల్లు, జీహెచ్ఎంసీ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది.

ఇక అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర అప్పులపై లఘు చర్చ జరిగింది. రాష్ట్ర అప్పులపైనా లఘు చర్చ నిర్వహించారు. టూరిజం పాలసీ, గుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. సభలో ఔటర్ రింగ్ రోడ్డు లీజ్‌పై సిట్ విచారణకు ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి.

## బస్సు ఎక్కితే నో టికెట్... ఎప్పటినుంచంటే...

అమరావతి: మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇవాళ (శనివారం) ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి మంత్రి వర్గ ఉపసంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో మంత్రి వర్గ ఉపసంఘం నియమకం అయింది . హోం మంత్రి అనిత, గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సభ్యులుగా ఉప సంఘం ఏర్పాటైంది. రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కన్వినర్‌గా ఈ ఉప సంఘం ఉండనుంది.

ఉచిత బస్సు ప్రయాణం అమలవుతున్న పలు రాష్ట్రాల్లో అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వానికి మంత్రి వర్గ ఉప సంఘం నివేదిక ఇవ్వనుంది. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఈరోజు మంత్రి వర్గ ఉప సంఘాన్ని ప్రభుత్వం నియమించింది. తాజాగా ఈ పథకం అమలుపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వచ్చే సంక్రాంతి నుంచే ఫ్రీ జర్నీ అమలు చేస్తామని, దీనికోసం ఆర్టీసీ ఏర్పాట్లు చేస్తోందని చెప్పిన విషయం తెలిసిందే.

పార్వతీపురం మన్యం జిల్లా: ఆర్టీసీ డిపోల సమూల మార్పులు తీసుకువస్తామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆరు నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులను ఇవాళ(శనివారం) మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర. ప్రారంభించారు. ఆర్టీసీలో ఉత్తమ సేవలు అందించిన కార్మికులకు నగదు పారితోషకాలను అందజేశారు. ఈసందర్భంగా మంత్రి రాంప్రసాద్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీ డిపో నూతన భవనాలు శ్రీకారం చుట్టామని అన్నారు. జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ మైదానం ఏర్పాటు చేస్తామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు.

## వీధి వ్యాపారులకు సర్కారు బాసట

స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లకు శ్రీకారం
స్థిరమైన, ఆకర్షణీయమైన స్థలాల్లో వ్యాపారం
నెల్లూరు మైపాడు రోడ్డులో పైలట్ ప్రాజెక్టు
ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



**అమరావతి, డిసెంబరు 20:**

వీధి వ్యాపారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వీధి వ్యాపారుల కోసం పట్టణాలు, నగరాల్లో స్థిరమైన, ఆకర్షణీయమైన స్థలాలను కేటాయించి వాటిలో 'స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ల'ను ఏర్పాటు చేస్తోంది. వీధుల్లో రద్దీని తగ్గించడం, వీధి వ్యాపారుల జీవనోపాధిని మెరుగుపరచడం, వారికి స్థిరమైన మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించాలని, స్వయం సహాయక సంఘాలలోని కుటుంబాలను కూడా ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మెప్మా ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్టు కింద నెల్లూరు నగరంలోని మైపాడు రోడ్డులో 200 షాపులతో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ఏర్పాటుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. కంటైనర్ మోడల్‌లో ఏర్పాటు చేయనున్న ఈ స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌కు రూ.7 నుంచి రూ.9కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఇక్కడ విజయవంతమైతే రాష్ట్రంలోని ఇతర నగరాలు, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో ఆ మార్కెట్లను ఏర్పాటు చేయనున్నారు. వీధి వ్యాపారుల సర్వే, గుర్తింపు కార్డుల జారీ, వ్యాపార ప్రణాళిక తయారీ, వ్యాపార జోన్ల ఏర్పాటు, నెలవారీ కార్యకలాపాలను మెప్మా సమీక్షిస్తుంది. స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్లలో వ్యాపారులకు అనుకూలమైన రూఫ్‌టాప్, స్థలం కేటాయింపు, సోలార్ ప్యానల్స్ ద్వారా రోజుకు 12.96 కిలోవాట్స్ సామర్థ్యంతో కంటైనర్, డిజిటల్ అనుసంధానం, తగిన భద్రతా ఏర్పాట్లను కల్పించనున్నారు.

లబ్ధిదారుల ఎంపిక ఇలా..

18 ఏళ్లు పైబడిన వారు అర్హులు.

విస్తృత ప్రచారం కల్పించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు.

సోషల్ ఆడిట్ నిర్వహించిన తర్వాత తుది జాబితాను తయారు చేస్తారు.

సంబంధిత టౌన్ వెండింగ్ కమిటీల సిఫార్సుల మేరకు మున్సిపల్ కమిషనర్లు వారికి వెండింగ్ కార్డులు, సర్టిఫికెట్లు జారీ చేస్తారు.

లాటరీ పద్ధతిలో షాపులు, స్థలాలను కేటాయిస్తారు.

షాపులు పొందిన వారికి వివిధ పథకాల కింద రుణ సౌకర్యం కోసం గ్రూపులు ఏర్పాటు చేస్తారు.ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు.భవిష్యత్తులో వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు మార్గనిర్దేశం చేస్తారు.డిజిటల్ నగదు బదలాయింపులు నిర్వహించేందుకు సాంకేతిక సహాయాన్ని అందిస్తారు.

సంగారెడ్డి పోలీసులు, న్యాబ్ జాయింట్ ఆపరేషన్
పటాన్ చెరులోని గోడౌన్ పై దాడి
కిలో ఎంఎడిఎ డ్రగ్స్ స్వాధీనం
ఇద్దరు అరెస్ట్..మరికొందరి కోసం గాలింపు

సంగారెడ్డి :నూతన సంవత్సర వేడుకల్లో విక్రయించడానికి డ్రగ్స్ తరలిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠా గుట్టు రట్టు చేశారు పోలీసులు. నమ్మదగిన సమాచారం మేరకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారులతో పాటు పటాన్ చెరు పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టి డ్రగ్స్ ముఠాను పట్టుకున్నారు.

పటాన్ పోలీస్ స్టేషన్ లో సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్, నార్కోటిక్ బ్యూరో ఎస్పీ చైతన్య లు ఇవాళ నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను వెల్లడించారు.. ఢిల్లీ, ముంబై నుంచి హైదరాబాద్ న్యూ ఇయర్ వేడుకల కోసం పెద్ద ఎత్తున డ్రగ్స్ ను తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో స్థానిక పోలీసులకు, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు పటాన్ చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్ లో నిఘా పెట్టారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి సమీపంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా.. అదుపులోకి తీసుకొని విచారించారు.

మహారాష్ట్ర రాజధాని ముంబైకి చెందిన అబ్దుల్ హమీద్ షేక్, ముఖేష్ దూబే అనే ఇద్దరు వ్యక్తులు.. నూతన సంవత్సర వేడుకల కోసం హైదరాబాద్ లోని కస్టమర్లకు విక్రయించేందుకు హైదరాబాద్ కు చెందిన షేక్ అమీర్ అనే వ్యక్తి కోసం వెయ్యి గ్రాముల నిషేధిత ఎండీఎంఎ డ్రగ్స్ ను తీసుకొని వచ్చినట్లు తెలిపారు. దీనిని ఢిల్లీలో ఉంటున్న జిమ్మీ, జిన్ని అనే ఇద్దరు నైజీరియన్ల వద్ద కొనుగోలు చేసినట్లు నిందితులు విచారణలో తెలిపారన్నారు. ఢిల్లీలో గ్రామును వేయి రూపాయలకు కొనుగోలు చేసి.. హైదరాబాదులో రూ.4 వేల నుంచి 5 వేలకు విక్రయిస్తున్నారని తెలిపారు.

వీరితో పాటు ముంబైకి చెందిన రాయిస్ ఖాన్ అనే వ్యక్తి సైతం నిషేధిత డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు నేరస్తుల ద్వారా తెలిసిందని ఎస్పీ రూపేష్ తెలిపారు. జారీడ్రగ్స్ పెడ్లర్ల నుంచి డ్రగ్స్ ను కొనుగోలు చేస్తున్న కొనుగోలుదారులను సైతం గుర్తించడం జరిగిందని, త్వరలోనే విచారించి వారిపై సైతం చర్యలు తీసుకుంటామన్నారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ బహిరంగ మార్కెట్లో రూ.మూడు కోట్ల రూపాయలపైన ఉంటుందని తెలిపారు.

## కేజ్రీవాల్ పై ఈడి విచారణకు గవర్నర్ అనుమతి

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు భారీ షాక్ తిగింది. ఎక్సైజ్ పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు అనుమతి ఇచ్చారు. ఎక్సైజ్ పాలసీని రూపొందించడంతో పాటు అమలు చేయడంలో భారీ అవినీతి జరిగిందని ఈడీ ఆరోపించింది.

ఈ కేసులో డిసెంబర్ 5న మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను ఈడీ అనుమతి కోరింది. తాజాగా, లెఫ్టినెంట్ గవర్నర్ కేజ్రీవాల్‌ను విచారించేందుకు పర్మిషన్ ఇచ్చారు. దీంతో మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను మరోసారి ఈడీ విచారణ చేయనుంది. మద్యం పాలసీకి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కేజ్రీవాల్ ను ఈ ఏడాది మార్చి 21వ తేదీన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసింది. ఈ కేసులో కేజ్రీవాల్‌కు జూలై 12న సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. సెప్టెంబర్ 13న కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను ఇవ్వడంతో ఆయన ఆరు నెలలు శిక్ష అనుభవించిన తర్వాత తీహార్ జైలు నుంచి రిలీజ్ అయ్యారు. ఈ కేసులోనే ఈడీ మరోసారి కేజ్రీవాల్ ను విచారించేందుకు సిద్ధమవుతున్నది..

## కువైట్ చేరుకున్న మోదీ.. రక్షణ, భద్రతపై చర్చలు



కువైట్ సిటీ: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండ్రోజుల అధికార పర్యటన నిమిత్తం శనివారంనాడు కువైట్ చేరుకున్నారు. ఆ దేశ రాజు షేక్ మిషాల్ అల్‌అహ్మద్ అల్ జుబేర్ అల్ సబహ్ ఆహ్వానం మేరకు మోదీ కువైట్‌లో పర్యటిస్తున్నారు. కువైట్‌కు భారత ప్రధాని వెళ్లడం **43** ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి. **1981**లో చివరిసారిగా ఇందిరాగాంధీ కువైట్‌లో పర్యటించారు.

కాగా, మోదీ తన పర్యటనలో కువైట్ అగ్ర నాయకులతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ముఖ్యంగా రక్షణ, భద్రత, వాణిజ్యంపై ప్రధానమంత్రి దృష్టి సారించనున్నట్టు చెబుతున్నారు. ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందం, రక్షణ సహకార ఒప్పందంపై చర్చలు జరుగుతాయని, వీటితో పాటు పలు కీలక రంగాలకు సంబంధించిన ఒప్పందాలపై సంతకాలు జరుగనున్నాయని విదేశాంగ శాఖ తెలిపింది. మోదీ పర్యటనతో ఇండియా, గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ) మధ్య సంబంధాలు బలోపేతమవుతాయని ఆశిస్తున్నట్టు విదేశాంగ శాఖలోని ఓవర్సీస్ ఇండియన్ అఫైర్స్ సెక్రటరీ అరుణ్ కుమార్ ఛటర్జీ తెలిపారు. కువైట్ ప్రస్తుతం జీసీసీకి అధ్యక్షత వహిస్తోంది.

మోదీ కువైట్ పర్యటనలో భాగంగా అక్కడ జరిగే 'హలా మోదీ' కార్యక్రమంలో సుమారు 4 వేల మంది భారతీయులను కలుసుకుంటారు. అరేబియా గల్ఫ్ కప్, ఫుట్‌బాల్ టోర్నమెట్ ప్రారంభోత్సవానికి కూడా హజరయ్యే అవకాశం ఉంది. కువైట్ ట్రేడింగ్ భాగస్వాములలో ఇండియా కీలకంగా ఉంది.

## అంబెడ్కర్ ను అవమానించిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా.



పాణ్యం రిపబ్లిక్ న్యూస్ 21 శనివారం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్లమెంటులో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ అవమానకరంగా మాట్లాడటాన్ని వ్యతిరేకిస్తూ పాణ్యం నియోజకవర్గం పాణ్యం మండల కేంద్రంలో ప్రజాసంఘాలు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. అమిత్ షా ను కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఉమ్మడి జిల్లాల సహాయ కార్యదర్శి అరుణ్ కుమార్, సమాజ్వాది పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు వనం వెంకటాద్రి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజా, ఎన్ ఎస్ యు ఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిన ప్రతాప్ ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ సతీష్ ఆటో కార్మిక సంఘాల నాయకులు నాగరాజు, రంగా గిరి మహబూబ్ అక్బర్ సంజీవ రాయుడు గోవిందు మహేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర వినియోగదారుల విద్య ,రక్షణ నిధి జాతీయ సమావేశంలో టెలి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ లక్ష్యం



డాక్టర్ బత్తుల సంజీవరాయుడు ట్రాయ్ కాగ్ మెంబర్
పాములపాడు , డిసెంబర్ 21 , (రిపబ్లిక్ న్యూస్ ):

న్యూఢిల్లీలో కేంద్ర టెలికమ్యూనికేషన్ వినియోగదారుల విద్య ,రక్షణ నిధి నిర్వహించిన జాతీయ సమావేశానికి డాక్టర్ బత్తుల సంజీవ రాయుడు పాల్గొని మాట్లాడుతూ దేశంలోని 28 రాష్ట్రాలలో మొబైల్ వినియోగదారులకు మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గ్రామీణులకు నెట్వర్క్ సమస్య లేకుండా చూడాలని ,సెల్ వినియోగదారులకు సమస్యలు వచ్చినప్పుడు త్వరగా పరిష్కారం టెలి కంపెనీలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ, ప్రిన్సిపల్ అడ్వైజర్ , దండా ముస్తఫా , సంజయ్ ఆర్య , బికాస్ తావ , వెంకట్ రమణ జైన్ , సుశీల్ కుమార్, అజయ్ మహత మొదలగు అధికారులు పాల్గొన్నారు అత్యంత విలువైన జాతీయ సమావేశంలో డాక్టర్ బత్తుల సంజీవ రాయుడు పాల్గొన్నందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు , ప్రజా సంఘాలు , యువజన సంఘాలు , ప్రముఖ రాజకీయ నాయకులు తదితరులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు

## ఏకగ్రీవంగా ఎన్నికైన తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్, వైస్ చైర్మన్ల ప్రమాణాస్వీకారం



నంద్యాల అర్బన్ డిసెంబర్ 21, (రిపబ్లిక్ న్యూస్):

నంద్యాలలో సాగునీటి సంగం ఎన్నికలలో భాగంగా తెలుగుగంగ ప్రాజెక్ట్ బిసి4 చైర్మన్గా సంజీవ్ కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్గా మనోహర్ చౌదరిలు మొదటి ఎన్నికలలోనే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం వారు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడుకు, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియకు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. రైతులకు సకాలంలో నీటిని అందించి వారి అభివృద్ధికి తోడ్పడతామని తెలిపారు. ఏవరైనా అధికారులు వారి విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం వేర్ హౌస్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

కర్నూలు డిసెంబర్ 21( రిపబ్లిక్ న్యూస్):-

త్రైమాసిక తనిఖీ లో భాగంగా ఈవిఎంలు భద్రపరచిన వేర్ హౌస్ ను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పరిశీలించారు.శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవిఎం వేర్ హౌస్ లో ఈవీఎం లను భద్రపరచిన తీరును కలెక్టర్ పరిశీలించారు.ఈవీయం వేర్ హౌస్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. గోడౌన్స్ లోని ఇంటర్నల్ పార్టిషన్లకు ప్రస్తుతం ఉన్న తాళాల కంటే పెద్ద తాళాలు వేయించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం సంబంధిత రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.కలెక్టర్ వెంట డిఆర్వో సి.వెంకటనారాయణమ్మ,, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మురళి, తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ ఎల్.వి.ప్రసాద్,బిజెపి స్టేట్ ఎలక్షన్ సెల్ ప్రతినిధి సాయి ప్రదీప్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కె.పుల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి షేక్ ఇజాజ్ అహ్మద్, బీఎస్పీ ప్రతినిధి అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# క్రీస్తు బోధనలతో మానవాళికి మేలు

### -టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్

నంద్యాల డిసెంబర్ 21 (రిపబ్లిక్ న్యూస్):

క్రీస్తు బోధనలు ఆచరణీయమని, దయామయుడు అయిన ఏసు మానవాళి కోసం రక్తం చిందించారని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక గాంధీనగర్ లో ఉన్న యేసు రాజా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ అనుహూ నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తును కీర్తిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ, శత్రువులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని బోధించిన క్రీస్తు శాంతిదూత అని కొనియాడారు. ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతానికి మాత్రమే సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మేలు చేసేవని అన్నారు. క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగని, ప్రేమ.. శాంతితో జీవిస్తూ ఆ ప్రేమమూర్తి మార్గంలో పయనిద్దామని ఫయాజ్ పిలుపునిచ్చారు. అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది అలాగే చిన్నారులతో కలిసి సెమీ



క్రిస్మస్ కేకును కట్ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎస్తేర్ , పాస్టర్ ప్రతాప్ , ఏర్మియా , తాటికొండ బుగ్గ రాముడు , దీపక్ రెడ్డి , జయప్రకాష్ , గోపి , బషీర్ , అలీ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# పార్టీని బలోపేతం చేయడమే కార్యకర్తల లక్ష్యం కావాలి









**- సిపిఐ శత జయంతి ఉత్సవాలను పండుగలా నిర్వహించాలి**

**- కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు.**

నంద్యాల, డిసెంబర్ 21, రిపబ్లిక్ న్యూస్ :

సీపీఐ పార్టీని బలోపేతం చేయడమే కార్యకర్తల లక్ష్యం కావాలని, సిపిఐ శత జయంతి ఉత్సవాలను పండుగలా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమితి సమావేశాలు జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాంమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముప్పాళ్ళ నాగేశ్వరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925 సంవత్సరం డిసెంబర్ 26న ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిందని, శత వసంత వేడుకలను ఒక పండుగలా గ్రామస్థాయి నుండి నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై బలమైన సంబంధాలను ఏర్పరచుకున్నప్పుడే పార్టీ నిర్మాణం బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. సిపిఐ పార్టీకి పదవులు, అధికారం ముఖ్యం కాదని, ప్రజలు, ప్రజా సమస్యలే ముఖ్యమన్నారు. తెలంగాణలో భూ పోరాటం చేసి పది లక్షల ఎకరాలను సేకరించి పేదలకు పంచిన ఘన చరిత్ర సిపిఐ పార్టీదన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీల్లో ఇచ్చిన వాగ్దానాల అమలుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని, పేదల ఇళ్ల కోసం సచివాలయ వద్ద అర్జీల కార్యక్రమం విజయవంతమైందని, రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతంలో సాధించేవరకు సిపిఐ పార్టీ పేదలకు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలపై పార్టీ శ్రేణులు ధర్నాలు, నిరసనలు వ్యక్తం చేయాలని చేయాలని ఆయన పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రామచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలపై పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటాలు చేయాలన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా వాలంటీర్లకు పదివేల రూపాయలు ఇస్తామన్న తెలుగుదేశం నాయకుల హామీలు ఏమయ్యాయని ఆయన నిలదీశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగపూరితమైన కమ్యూనిస్టు పార్టీ చరిత్ర శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ జిల్లాలో శత జయంతి వారోత్సవాలు పార్టీ శాఖలున్న ప్రతి చోట పార్టీ పతాకావిష్కరణ నిర్వహించి, ఘనంగా పండగ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. సుంకయ్య, కె. రాధాకృష్ణ, పట్టణ కార్యదర్శి కే. ప్రసాద్, ఆళ్లగడ్డ తాలూకా కార్యదర్శి కే భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ రాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనంజయుడు,జిల్లా సమితి సభ్యులు ప్రభాకర్, శివయ్య, హరినాథ్, సామేలు, సంజీవులు, సుబ్బారెడ్డి, సోమన్న, శ్రీనివాసులు, ప్రతాప్, వెంకట్ శివుడు, భార్గవ్, బాలకృష్ణ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు లక్ష్మీదేవి, షమీం బేగం, రజిత, గోస్పాడు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడి నుండి విముక్తి కోసం ధ్యానం ఎంతో అవసరం.. ధ్యానం తో సంపూర్ణ ఆరోగ్యం.. అరవిందరాణి... సుజలమ్మా

నంద్యాల డిసెంబర్ 21( రిపబ్లిక్ న్యూస్) :

అధిక ఒత్తిడిని గురవుతున్నారని, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ధ్యానం ఎంతో మేలు చేస్తుందని,అరవింద రాణి సుజలమ్మ లు తెలిపారు శనివారం క్రాంతి నగర్ లో ఉన్న రామచంద్ర మిషన్ హార్టఫుల్ నెస్ కేంద్రం లో ప్రపంచ యోగ దినోత్సవ ము ను ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యానం వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వానికి సహకరిస్తుందని, రోజువారీ జీవితంలో ఒత్తిడిని తగ్గించడంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించే ధ్యానం ప్రాధాన్యమన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని తమ జీవితంలో భాగం చేసుకోవాలని, ప్రతిరోజు కనీసం 20 నిమిషాలు ధ్యానం చేయడం మన ఆరోగ్యానికి, మానసిక శాంతికి ఎంతో అవసరమన్నారు. ఆర్ట్ అఫ్ లివింగ్ శిక్షకులు అరవింద రాణి గారు అందరి చేత ధ్యానం చేయించి, ధ్యానం చేయడం వలన కలిగే ప్రయోజనాలను అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో నందిపైపులఎండీ సుజలా,అరవింద రాణి, పార్వతమ్మ పాల్గొన్నారు ప్రపంచ ధ్యాన దినోత్సవం డిసెంబర్ 21న ప్రపంచ ఐక్యరాజ్యసమితి ప్రకటించడం జరిగినది... ఈ కార్యక్రమం లో.. 200 మంది.. ప్రముఖులు.. యోగ గురువులు పాల్గొని ధ్యానం చేసారు

## పాములపాడులో ఘనంగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

పాములపాడు డిసెంబర్ 21 (రిపబ్లిక్ న్యూస్):-

పాములపాడు మండల కేంద్రంలో, మండల వైఎస్ఆర్సిపి నాయకులు కలిసి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం అట్టహాసంగా జన నేత, సంక్షేమ సారథి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైయస్ఆర్సిపి మండల నాయకుడు టీ.నాగరాజు మరియు కో ఆప్షన్ మెంబర్ సయ్యద్.ముర్తుజాఅలి ల ఆధ్వర్యంలో భానుముక్కల మాజీ సర్పంచ్ జె.బాలునాయక్, గ్రామ నాయకులు పుల్లయ్య, జూటూరు నాయకుడు చరణ్, మిట్టకందాల నాయకులు యుగంధర్, బానకచెర్ల నాయకులు స్వామిదాసు, చెలిమిళ్ల నాయకులు శెట్టి. శివలింగం, కృష్ణారావుపేట నాయకులు కేశవ గౌడ్, తదితరులతో కలిసి కేక్ కట్ చేసి, ఒకరికి వరకు తినిపించుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది. ఈ సందర్భముగా మండల నాయకుడు టీ.నాగరాజు, మండల కో ఆప్షన్ మెంబర్ ఎస్.ముర్తుజాఅలి లు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద బిడ్డలు ఈ ప్రపంచంలో పోటీపడాలని ఆశిస్తూ విద్యాసంస్కరణలతో, తల్లిదండ్రులకు అమ్మఒడి సహకారంతో, అన్ని వర్గాలకు ఆసరా, చేయూత, రైతు భరోసా ఆర్థిక సహకారంతో ఐదు సంవత్సరాలు ముందడుగు వేయించడం జరిగిందన్నారు. ఆయన ఎల్లప్పుడూ పేద ప్రజలు, బడుగు బలహీన, వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసే జగనన్న లాంటి మంచి మనసున్న మహారాజు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ,శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యకర్తలు అందరికి పేరు పేరు నా కృతజ్ఞతలు తెలియజేశారు. జగనన్న ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు అందరూ ఎప్పటిలాగే, ఇప్పుడు కూడా మనం అందరం కలిసి కట్టుగా పని చేసి ప్రజా సమస్యలపై గట్టిగా



పోరాటం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు అవమానం-పార్లమెంటుకు గ్రహణం


దేశంపై తన నిరంకుశాధిపత్యాన్ని రుద్దడానికీ, ప్రత్యక్ష పరోక్ష పద్ధతులలో ప్రత్యర్థులపై ప్రతిపక్షాలపై దాడి చేయడానికి మోడీ ప్రభుత్వం ఎంత దూరమైనా పోవడానికి సిద్ధంగా వుందని ఈ వారం రోజుల పార్లమెంటు సమావేశాలు హెచ్చరిస్తున్నాయి. ఆఖరుకు అనుకున్నదాని కన్నా ముందే ఆర్ధంతరంగా ఏకపక్షంగా వాటిని ముగించి, కీలక చర్చలన్నింటికీ మంగళం పాడటం వ్యూహాత్మకంగా జరిగిందే. అటు రాజ్యాంగానికి ఎసరు పెడుతూ రాజకీయ రభస రగిలించడమే గాక భౌతికంగా ఇటు రాష్ట్రాల్లోనూ, అటు రాజధానిలోనూ బీజేపీ-సంఘ్ పరివార్ ప్రయోగిస్తున్న పాచికలు అన్నీఇన్నీ కావు. బడా మీడియా, అనేక కీలక ప్రాంతీయ పార్టీలూ వంత పాడుతున్నాయి గనక సామాన్య ప్రజలకు వీటి తీవ్రత అందకుండా పోతున్నది. ఒకదానికి ఒకటి అడ్డం పెడుతూ అనుకున్న దిశలో బండి నడిపించుకోవడానికి బీజేపీ- ఎన్డీయే భాగస్వాములను కూడా మద్దతుదారులుగా మార్చుకుంటున్నది. దేశ చరిత్రలోనే లేని విధంగా పార్లమెంటు వేదికపై అడ్డుకోవడాలు, అఘాయిత్యాలు జరిగినా తెలుగురాష్ట్రాల్లో కీలక ప్రాంతీయపార్టీలు నోరు మెదపకపోవడం ఇందుకో ఉదాహరణ మాత్రమే. తెలుగుదేశం, జనసేన నేరుగా ఎన్డీయేలో వుండి బలపరుస్తుంటే వైసీపీ బయటనుంచి తోడు నిలుస్తున్నది. బీఆర్ఎస్ అటూ ఇటూ కాకుండా కాంగ్రెస్, బీజేపీ ఒకటననే వింతవాదనతో పరోక్షంగా సహకరిస్తున్నది. ప్రాంతీయ ప్రత్యర్థుల మధ్యనే ప్రదక్షిణలు చేస్తున్న తెలుగు మీడియా జాతీయస్థాయి చర్చలో స్పష్టమైన కోణాలను చూపించ కుండా రాష్ట్ర రాజకీయాల స్థాయికి దించేస్తున్నది. అందుకే ఇది తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకించి లోతుగా చర్చించాల్సి వుంది.

అదానీ టు సొరేస్

ఈ సమావేశాలు మొదలవడానికి ముందే అదానీ భాగోతం అమెరికాలో భగ్గుమన్నది. మోడీ నుంచి జగన్ వరకూ విస్తరించిన ఈ వ్యవహారంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా ప్రస్తావనకు వచ్చింది. ఈ అంశం చర్చకు చేపట్టాలని ప్రతిపక్షాలు ఎంతగా పట్టుపట్టినా, పోరాడినా మొండిగా నిరాకరించిన బీజేపీ కుయుక్తులతో రాజ్యాంగ ఏర్పాటు 75వ వార్షికోత్సవాల ప్రహసనం చేపట్టి ప్రవచనాలు గుప్పించింది. నెహ్రూపై ద్వేషపూరితమైన వ్యాఖ్యలతో విషం కక్కింది. అదానీపై చర్చను పక్కదోవ పట్టించడం కోసం జార్జి సొరేస్ కథనం తీసుకొచ్చి సోనియాగాంధీ,కాంగ్రెస్‌లతో పాటు లౌకిక పక్షాలు కూడా ఆయన తరఫున పనిచేస్తున్నారని దుష్ప్రచారానికి దిగింది. గతంలో సమాంతర మీడియాపై దాడికి కూడా ఇదే వాదన చేయడం గుర్తుండి వుంటుంది. ఏతావాతా సొరేస్‌తో చేతులు కలిపి భారతదేశానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయనేది సంఘ్పరివార్ అల్లుతున్న అబద్ధ పురాణం. అదే నిజమైతే పదేండ్లుగా అప్రతిహత అధికారం చెలాయిస్తున్నవారు ఎందుకు శోధించి బయటకు తీయలేక పోయారు? న్యూస్‌క్లిక్, వైర్ వంటివాటికి అండగా వున్న సింగం చైనా ఏజెంట్ అంటూ ఇదే ప్రచారం చేశారు గాని చివరకు చెప్పిందేమీ లేదు.ఇప్పుడు తామే చైనాతో సాధారణ సంబంధాలకు చొరవ తీసుకున్నారు. దేశద్రోహులుగా ప్రతిపక్షాలపై ముద్రవేయడం ఒక పథకం ప్రకారం సాగుతున్న కుట్ర. సీపీఐ(ఎం) సభ్యుడు జాన్‌బ్రిటాస్ రాజ్యసభలో దీనిపై చక్కటి చురకవేశారు. నెహ్రూ వ్యతిరేక ప్రచారం కోసం ఒక ప్రత్యేక మంత్రిత్వశాఖనే ఏర్పాటు చేస్తే పోతుందని ఆయన అన్నారు.మాజీ ప్రధాని వాజ్‌పేయి స్వయంగా రాజ్యసభలో ఒకప్పుడు నెహ్రూను రాముడితో పోల్చారని, అలాంటి నెహ్రూ ఇప్పుడు రావణుడై పోయాడని వ్యాఖ్యానించారు. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వాన్ని రద్దు చేసిన నెహ్రూతో తమకు విభేదాలున్నాయి. కానీ, ఆయనపై ద్వేషప్రచారానికి తాము వ్యతిరేకమన్నారు. ఎమర్జెన్సీని తాము వ్యతిరేకిం చాము కానీ, ఇప్పుడు దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తున్నదని హెచ్చరించారు. 56 అంగుళాల చాతీ గల ప్రధాని హయాంలో బయటనుంచి ఎవరో మన దేశాన్ని అస్థిరపర్చే కుట్ర చేస్తున్నారని చెప్పుకోవడం అవమానం కాదా? అని బ్రిటాస్ వేసిన ప్రశ్న ఎక్కడా కనిపించకపోవడం ఆశ్చర్యమే. సొరేస్‌తో సంబంధాలు దేశద్రోహం వంటి అంశాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)వేయాలని కోరారు. ఆ కమిటీ పత్యేక దర్యాప్తు చేపడితే ఆ మూలాలు మోడీ ఇంటి దగ్గరే తేలతాయని బ్రిటాస్ వ్యాఖ్యానించారు. ఎందుకంటే మనం ఐక్యరాజ్యసమితి ప్రజాస్వామ్య నిధికి విరాళం ఇస్తున్నాం. దానికీ సొరేస్‌కూ సంబంధం వుంది. మరి మనమే ఆయనకు డబ్బు పంపుతున్నామా? అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో అమెరికా పాత్ర గురించి ఎందుకు మాట్లాడటం లేదు? అదానీ గురించి విస్తారంగా వచ్చినదాన్ని దాటేసి కృత్రిమంగా సొరేస్ రచ్చ ఎందుకు తెచ్చినట్టు?ఇటలీ వెబ్‌సైట్ మీడియాపార్ట్ రఫేల్ హెలికాప్టర్ల గురించి బయటకు తీసినదాన్ని వదలిపెట్టి సొరేస్‌పై ఏదో రాసిందని ఇక్కడ మీడియాలో కథనాలు వదిలింది. తమ పేరును అనవసరంగా తీసుకొస్తున్నారని మీడియా పార్ట్ ఖండన కూడా ప్రకటించింది.

అంబేద్కర్‌కు పోటీగా దేవుడు

సొరేస్ అస్త్రం, అదానీ కథనం నుంచి కాపాడలేక పోవడం, రాజ్యాంగ చర్చ కూడా రాజకీయంగా దారి తప్పించకపోవడంతో మోడీ సర్కార్ వ్యూహాలకు చుక్కెదురైంది. జమిలి బిల్లును ఆలస్యం చేసి మరీ రాజ్యాంగ చర్చను సాగదీయాలని మొదట భావించి ఆ మేరకు ప్రకటించారు. అయితే ఈ క్రమంలో అంబేద్కర్ వివాదం స్వయంగా అమిత్ షా ద్వారానే తెరపైకి తెచ్చారు. రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా హక్కులు కల్పించిన అంబేద్కర్ పేరు చెప్పడాన్ని ఫ్యాషన్‌గా చిత్రిస్తూ దానికి బదులు దేవుడి పేరు అన్నిసార్లు తల్చుకుని వుంటేనన్నా పుణ్యం వచ్చేదని చెప్పడమంటే అర్థమేమిటి? ఇందులో వున్నదీ మత రాజకీయమే. అమిత్ షా వక్రవ్యాఖ్య దేశ వ్యాపిత నిరసనలకు కారణమవడంతో బీజేపీ వ్యూహాలు బెడిసికొట్టాయి. దాంతో ఆలోచన మార్చుకుని ఆదరా బాదరగా జమిలి బిల్లునే సభలో ప్రవేశపెట్టారు. ఆ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టడానికి పాటించాల్సిన నిబంధనలకు తిలోదకాలు వదిలి మొండిగా ముందుకు తెచ్చారు.అయితే దాన్ని జేపీసీకి పంపించడం ప్రజాసామ్యం కోసమేనన్నట్టు కొత్తనాటకం నడిపించారు.అయినా అసలు వుద్దేశం



బయటపడిపోయిందన్న నిస్పృహతోనే నేరుగా ప్రతిపక్ష నేతను అడ్డుకోవడానికి సిద్ధమయ్యారు. రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే సభలోకి వస్తుంటే మకరద్వారం దగ్గర అయిదుగురు బీజేపీ సభ్యులు అడ్డుతగలడమేమిటి? ఇలాంటిది గతంలో ఎప్పుడైనా జరిగిందా? తర్వాత బీజేపీ సభ్యులు ప్రతాప్ చంద్ర సారంగి,ముఖేష్ రాజ్‌పుత్ గాయపడ్డారంటూ ఆయనపై నాలుగు సెక్షన్ల కింద కేసు పెట్టారు. వారు అడ్డుకోవడం వల్లనే ఘర్షణ జరిగిందని, తనకూ గాయమైందని ఖర్గే ప్రకటించారు. కాంగ్రెస్ సభ్యులు దీనిపై ఎదురు కేసు పెట్టారు. కానీ పోలీసులు కేవలం పాలకపక్షం ఫిర్యాదులపైనే దర్యాప్తు చేస్తూ తమ ఫిర్యాదులను పెడచెవిని పెట్టారని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు. ఈ ఘర్షణలను సాకుగా చూపించి సభను ముందే వాయిదా వేశారు. అంతేగాక పార్లమెంటు ప్రాంగణంలో నిరసనలు నిషేధిస్తున్నట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఇది ఎప్పటినుంచో వున్న సంప్రదాయాలను హక్కులను నిరాకరించడమే.నిరసనల పట్ల మోడీ సర్కారు ఎంత అసహనంగా వుందో దీంతోనే తెలిసిపోతున్నది. ఇక రాజ్యసభ చైర్మన్ జగదీప్‌ధంకర్‌పై అవిశ్వాస తీర్మానం నోటీసును తిరస్కరించడం ఇంకో పరిణామం.పైగా సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించడం తగదని ఆయన సూక్తులు చెబుతూ సభను ముగించారు.ఉభయ సభల్లోనలూ నిరసనలు లేకుండా అడ్డుకోవడం, ప్రతిపక్షాలు ఎంత అభ్యర్థించినా న్యాయమైన చర్చలకు అనుమతించ కుండా వాటిపైనే విద్రోహం ఆరోపణలు చేయడం బీజేపీ ఇరకాటానికి అద్దం పట్టింది. చర్చలు సవ్యంగా జరిగితే ఎదుర్కోలేమన్న భయంతోనే ముందే అడ్డుకోవడం ఇక్కడ వ్యూహం.అంతా అయ్యాక రాజ్యసభ 60 శాతం,లోక్‌సభ 45 శాతం సమయం వృథా అయిందని, పెట్టిన 16బిల్లులలో ఒక్కదాన్నే ఆమోదించగలిగిందని మొసలికన్నీళ్లతో నివేదికలు విడుదలయ్యాయి. అంబేద్కర్‌ను అవమానించినందుకు క్షమాపణలు చెప్పడం కానీ, కనీసం సర్దిచెప్పడం కానీ ఇప్పటికీ జరగలేదంటే మనువాద సిద్ధాంతకర్తల నిజస్వరూపం ఏమిటో తెలుస్తోంది. నిజానికి 1992లో అంబేద్కర్ వర్ధంతి రోజైన డిసెంబర్6న బాబ్రీ మసీదు విధ్వంసానికి పాల్పడినప్పుడే వారు లౌకికతత్వంతో పాటు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపైనా, అంబేద్కర్‌పైనా తమకు ఏమాత్రం గౌరవం లేదని చేతల్లో చెప్పేశారు.

డబుల్ గేమ్

రాహుల్‌గాంధీపై కేసును నేరపరిశోధన విభాగానికి అప్పగించారు గనక ఏ మలుపు తిప్పుతారనేది చెప్పలేం. కాంగ్రెస్ వైపునా ఏమైనా లోపాలుంటే వుండొచ్చుగానీ అసలైన బాధ్యత అధికార పార్టీదే. ఇదే సమయంలో ఆరెస్సెస్ అధినేత మోహన్‌భగవత్ ప్రతి మసీదు కింద మందిరాలున్నాయని వివాదాలు విస్తరించడం సరికాదని నీతిపాఠాలు చెప్పడం కూడా సందేహాలు పెంచింది. ఎందుకంటే అన్నిచోట్ల కాదు కొన్నింటిపై కేంద్రీకరించాలనే వ్యూహం తీసుకోబోతున్నట్టు కనిపిస్తున్నది.అయోధ్య తర్వాత కాశీ మధు బాకీ హై అన్న వారి ప్రచారం బాగా తెలిసిందే గనక ఆ దిశలో వ్యూహాలు నడవొచ్చు. సంభాల్‌లో మసీదు సర్వేను సుప్రీంకోర్టు నిలిపేసినా అదే చోట మరేదో మందిరం బయటపడిందంటూ జాతీయ స్థాయిలోనే హడావుడి సాగిస్తున్నారు. అక్కడ సర్వేలు మొదలెట్టారు. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి శేఖర్ యాదవ్ విహెచ్‌పి సభలో విద్వేష ప్రసంగం చేయడాన్ని సుప్రీంకోర్టు కొలీజియం పిలిచి మందలిస్తే యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సమర్థిస్తున్నారు. మసీదులు, మందిరాలపై మోహన్ భగవత్ మాట్లాడిన దానికి భిన్నంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు వినిపిస్తున్నారు. ఈ ద్వంద్వ క్రీడ మనకు బాగా పరిచితమైన సంఘ్ పరివార్ పని విభజనలో భాగమే. తమ వాదనలు, వ్యూహాలు దాడులపై నిరసన వస్తున్నది గనకే సన్నాయి నొక్కులపని ఒకరు తీసుకుంటే మరొకరు షరామామూలుగా విద్వేషకాండ సాగిస్తున్నారని అర్థం చేసుకోవాలి. తిరుమల కొండపై అన్యమత ఉద్యోగుల తొలగింపు అంటూ మొదలుపెట్టి ఇప్పుడు షికారి తెగవారిపై ఆ ముద్రవేసి దుకాణాలు మూయించి వెళ్లగొట్టడం దేనికి నిదర్శనం? సనాతన మతమే భారతీయుల జాతీయ మతమని యోగి ఆదిత్యనాథ్ ఉవాచ.ఒకే దేశం,ఒకే ఎన్నిక, ఒకే మతం, ఒకే పార్టీ, ఒకే నేత అనే నినాద పరంపరకు పరాకాష్ట కాగానే వీటిని చూడకతప్పదు.ఇంతా చేసి లోక్‌సభ లో మెజార్టీ కోల్పోవడం, రాజ్యసభలో అసలే లేకపోవడం బీజేపీకి మింగుడుపడని పరిస్థితిగా తయారైంది. తత్ఫలితంగానే పార్లమెంటును రణక్షేత్రంగా మార్చేందుకు సిద్ధమైపో యారని తాజా సమావేశాలు చేసిన హెచ్చరిక.